## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:343 | శనివారం జులై 18, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# 2014కు ముందు ఇలా జరిగితే..

## రైల్వేలు కుప్పకూలేవి: మోదీ



- 2014కు ముందు ఇలాంటి సంక్షోభం వచ్చి ఉంటే రైల్వేలు కుప్పకూలేవని మోదీ వ్యాఖ్య.
- హరియాణాలోని జింద్‌లో తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని.
- 21వ శతాబ్దపు రైల్వే హైడ్రోజన్ శక్తితో ముందుకు సాగుతోందని వ్యాఖ్య.
- దేశీయ సాంకేతికతతో హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేశామని వెల్లడి.
- గల్ఫ్ ఉద్రిక్తతల మధ్య ఇంధన ప్రత్యామ్నాయాలపై భారత్ దృష్టి.
- చమురు దిగుమతులపై ఆధారాన్ని తగ్గించే దిశగా కీలక అడుగు.
- 2030 కామన్‌వెల్త్ గేమ్స్‌కు భారత్ సిద్ధమవుతోందని మోదీ.
- 2036 ఒలింపిక్స్ నిర్వహించాలనే లక్ష్యాన్ని ప్రధాని ప్రకటించారు.
- క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ.


పశ్చిమాసియా ఉద్రిక్తతలను ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోదీ ( గ్రావీ వీశీఎఱ) కీలక వ్యాఖ్యలు చేశారు. గల్ఫ్ సంక్షోభాన్ని తమ ప్రభుత్వం సమర్ధవంతంగా ఎదుర్కొందని వెల్లడించారు. 2014కు ముందు ఈ పరిస్థితి వచ్చి ఉంటే.. దేశ రైల్వే వ్యవస్థ కుప్పకూలి ఉండేదన్నారు. అప్పట్లో చాలా వరకు రైళ్ల డీజిల్‌తోనే నడిచేవని పేర్కొన్నారు. శుక్రవారం హరియాణాలోని జింద్ రైల్వే స్టేషన్‌లో దేశంలోనే తొలిసారిగా హైడ్రోజన్‌తో నడిచే రైలు ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.
"మనం రైల్వేల చరిత్రను పరిశీలిస్తే.. 19వ శతాబ్దంలో ఆవిరియంత్రం ఆధారంగా నడిచేవి. 20వ శతాబ్దంలో డీజిల్, విద్యుత్ శక్తి ఇంధనంగా ఉండగా.. 21వ శతాబ్దపు రైల్వే హైడ్రోజన్ శక్తితో నడుస్తోంది. ఈ రోజు ప్రారంభించిన రైలును దేశీయంగా తీర్చిదిద్దారు" అని మోదీ వెల్లడించారు. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల కారణంగా హర్మూజ్‌లో ఇంధన నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భగ్గుమంటున్నాయి. చమురు దిగుమతులపైనే ప్రధానంగా ఆధారపడిన భారత్‌లో ఆ ప్రభావం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో దేశంలో హైడ్రోజన్ రైలు ప్రారంభం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.
భారత్‌లో ఒలింపిక్ క్రీడలు నిర్వహించేందుకు మోదీ ప్రభుత్వం సంసిద్ధమవుతుతోంది. 2036లోనే ఈ క్రీడలు నిర్వహించాలనుకుంటున్నట్లు ప్రధాని ఆకాంక్ష వ్యక్తం చేశారు. దానికి ముందు 2030లో కామన్‌వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు దేశం సిద్ధమవుతున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

- పేజి 2లో ▶

# అంతరిక్షంలోకి ప్రధాని మోదీ పోస్టుకార్డ్..

## ఏం రాశారంటే?





దేశంలోనే తొలిసారి ప్రైవేట్‌గా అభివృద్ధి చేసిన ఆర్బిటాల్ రాకెట్ విక్రమ్-1ప్రయోగానికి రంగం సిద్ధమైంది. 'మిషన్ ఆగమన్' పేరిట జులై 18న ఈ ప్రయోగం నిర్వహించనున్నట్లు స్కైరూట్ ఏరోస్పేస్ ప్రకటించింది. ఈ ప్రయోగంలో భాగంగా అంతరిక్షంలోకి ప్రధాని మోదీ రాసిన పోస్టుకార్డ్‌ను కూడా తీసుకువెళ్లనున్నారు. దీనిపై మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అనే పదాన్ని రాశారు. ఆయన సందేశంతో పాటు స్కైరూట్ బృంద సభ్యులు, మాజీ ఇస్రో ఛైర్మన్‌లు, భారతీయ వ్యోమగాములు, పెట్టుబడిదారులు, శాస్త్రవేత్తలు రాసిన డజన్ల కొద్దీ పోస్ట్‌కార్డులు కూడా అంతరిక్షంలోకి పంపనున్నారు. అంతరిక్ష రంగంలో దేశ అభివృద్ధికి దోహదపడిన వ్యక్తులను గౌరవించడమే ఈ చర్యల వెనుక ఉద్దేశమని స్కైరూట్ తెలిపింది. పేజి 2లో ▶

# ఓటరు జాబితా నుంచి తొలగిస్తే..

## పౌరసత్వం కోల్పోయినట్లు కాదు!



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటరు జాబితాలో పేరు తొలగించినంత మాత్రాన పౌరసత్వం కోల్పోయినట్లు కాదని వ్యాఖ్యానించింది. అంతేకాదు.. ఈ జాబితా నుంచి తొలగించబడిన వ్యక్తులకు సంక్షేమ పథకాలను నిరాకరించవచ్చా? లేదా? అన్న విషయాన్ని పరిశీలిస్తామని తెలిపింది. పేజి 2లో ▶

# భూమి కొన్నంత మాత్రాన..

## పౌరుడిగా పరిగణించలేం: హైకోర్టు



భూమి కొన్నంత మాత్రాన.. ఈ దేశ పౌరుడిగా పరిగణించలేమని కలకత్తా హైకోర్టు తెలిపింది. చొరబాటు ఆరోపణలతో అరెస్టైన ఓ వ్యక్తి.. తాను బెంగాల్‌లో భూమి కొనుగోలు చేశానని, ఈ దేశ పౌరుడినేనంటూ పేర్కొన్నాడు. ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. అతడి వాదనను తోసిపుచ్చింది. పేజి 2లో ▶

# జనసేన బలాబలాలను బట్టి పోటీ చేస్తాం:

## మంత్రి నాదెండ్ల మనోహర్



తెనాలి: స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పోటీపై మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెనాలిలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2024లో పొత్తు రాష్ట్ర ప్రయోజనాల కోసం పవన్ కల్యాణ్ తీసుకున్న నిర్ణయమని, అప్పటి పరిస్థితిని బట్టి ఒక అడుగు వెనక్కు తగ్గామని అధినేత చెప్పారన్నారు. అప్పుడు వర్తించిన ఫార్ములా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఉంటుందని వచ్చిన వార్తలు సరి కాదని మనోహర్ స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమి సమావేశంలో పొత్తులపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. స్థానిక పరిస్థితులు, పార్టీ బలాబలాలను బట్టి ఎవరికి ఎన్ని అనేది నిర్ణయం ఉంటుందని వివరించారు. కూటమి బలోపేతమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జనసేనలో కష్టపడి పనిచేసే వారికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తామన్నారు.

# ధరణి లావాదేవీలపై విచారణకు 'సిట్'..

## తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం





హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం ముగిసింది. క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పంచాయతీల సొంత ఆదాయం పంచాయతీ ఖాతాలోనే జమ చేయాలనే నిర్ణయానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.
భేటీ ముగిసిన అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై క్యాబినెట్ ఆందోళన వ్యక్తం చేసిందని పొంగులేటి తెలిపారు.

2లో..

# అమృత్ పథకంలో మంగళగిరి స్టేషన్ ఆధునీకరణ

## వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ



- దేశ సర్వతోముఖాభివృద్ధికి రైల్వేలు ఎంతో కీలకం: లోకేశ్

దేశ సర్వతోముఖాభివృద్ధికి రైల్వేలు ఎంతో కీలకమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. కనెక్టివిటీ పెరిగితేనే ప్రగతి సాధ్యమవుతుందని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద సరికొత్త హంగులతో మంగళగిరి రైల్వేస్టేషన్‌ను పునర్వ్యవస్థీకరించారు. రూ.12.56 కోట్ల భారీ వ్యయంతో ఆధునికీకరణ చేశారు. శుక్రవారం ఈ స్టేషన్‌ను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశ ఆర్థిక, సామాజిక ప్రగతిలో రైల్వేశాఖ కీలకపాత్ర పోషిస్తోంది.

- పేజి 2లో ▶

# మంథనిలో న్యాక్ స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్...

- భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు
- సీఎం రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు



పెద్దపల్లి జిల్లా మంథనిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ కేంద్ర భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

- పేజి 2లో ▶

# పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలి



- వర్జీనియా పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేసి రైతులకు మరింత గిట్టుబాటు ధర కల్పించాలి
- కంపెనీలతో చర్చించి ధరలు పెరిగేలా టొబాకో బోర్డు తగిన చర్యలు తీసుకోవాలి
- తక్కువ నాణ్యత గల పొగాకు సాగు చేసిన రైతులకు కూడా నష్టం లేకుండా చూడాలి
- 2026-27లో ఉత్పత్తిని సుమారు 81 మిలియన్ కిలోలకు పరిమితం చేసేలా అవగాహన
- పొగాకు కొనుగోళ్ల పురోగతిపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు

2లో

# సంపాదకీయం

## సీఎస్‌డీఎస్ భవిష్యత్తేమిటి?

ఉన్నత విద్యా సంస్థలకు వ్యతిరేకంగా కూడా బుల్డోజర్ న్యాయం అమలవుతోంది! న్యూఢిల్లీలోని 'అభివృద్ధి చెందుతున్న సమాజాల అధ్యయన కేంద్రం' (సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవెలపింగ్ సొసైటీస్-- సీఎస్‌డీఎస్)కు ప్రభుత్వ ఆర్థిక సహాయంలో భారీ కోత విధించేందుకు ప్రభుత్వం పూనుకున్నట్టు ఈ నెల 10న వార్తలు వెలువడ్డాయి. సీఎస్‌డీఎస్ ఉనికిని రూపుమాపేందుకే ఆర్థిక సహాయం నిలిపివేతకు ప్రభుత్వం పూనుకున్నదనడంలో సందేహం లేదు.

బుల్డోజర్ న్యాయంలో వలే ఇక్కడ కూడా చట్ట నియమాలను తలకిందులు చేయడం జరిగింది. నేర న్యాయ నిర్ణయం (క్రిమినల్ జస్టిస్) ఒక నిర్దిష్ట క్రమంలో ఉంటుంది: ఒక నేరం సంభవిస్తుంది; దానికి రుజువులు లభిస్తాయి; అవి సంశయాత్మకంగా ఉంటాయి; సంశయాలు విచారణకు దారి తీస్తాయి; విచారణ నేర నిర్ధారణకు, శిక్షకు దోహదం చేస్తుంది. సీఎస్‌డీఎస్ విషయంలో ఈ ప్రక్రియ ముందుగానే గుర్తించిన అపరాధిపై బహిరంగంగా నేరారోపణతో ప్రారంభమయింది. న్యాయ సమర్థనకు అవసరమైన సాకులు సృష్టించారు. శిక్షను ఇంకా అమలుపరచకపోయినా ముందుగానే నిర్ణయమయింది. సామాజిక శాస్త్రాల అధ్యయనం, పరిశోధనలతో సంబంధమున్న సంస్థలు, వ్యక్తులు అందరికీ హెచ్చరికగా ఉండేలా ఆ శిక్ష విస్తృత ప్రభావశీలంగా ఉంటుంది.

భారతీయ వైజ్ఞానిక శాస్త్రాలకు ముంబైలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్), బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (ఐఐఎస్‌సీ) ఎలాంటివో భారతీయ సామాజిక శాస్త్రాలకు సీఎస్‌డీఎస్ అలాంటిది. దేశంలోను, విశాల ప్రపంచంలోను అగ్రశ్రేణి మేధావిగా సుప్రసిద్ధుడైన రజనీ కొఠారి 1963లో స్థాపించిన ఈ ఉన్నత విద్యాసంస్థలో స్వతంత్ర భారతదేశ మొదటి రెండు తరాల విఖ్యాత సామాజిక శాస్త్రవేత్తలు ఎందరో అధ్యాపకులుగా ఉన్నారు. ఆర్థికవేత్తలు, ప్రస్తుత అధ్యాపకులను మినహాయిస్తే ఆ ప్రముఖుల జాబితాలో అశీస్ నంది, డి.ఎల్ శేథ్, రామాశ్రయ్ రాయ్, గోపాల్ కృష్ణ, బషీరుద్దీన్ అహ్మద్, గిరి దేశింగ్‌కార్, సుధీర్ కాకర్, శివ్ విశ్వనాథన్, హర్ష్ సేథీ, సురేశ్ శర్మ, డి.ఆర్ నాగరాజ్, వి.బి సింగ్, రాజీవ్ భార్గవ, షయిల్ మాయారామ్, ఆదిత్య నిగమ్, అభయ్ దూబె తదితర మేధా దిగ్గజాలు ఉన్నారు. ఇంకా సుఖ్మొయ్ చక్రవర్తి, టి.ఎన్ మదన్, దీపక్ నయ్యర్, జేపీఎస్ ఓబరాయ్, మనోరంజన్ మొహంతి, పాట్రిషియా ఓబరాయ్, సుహాస్ పల్సీకర్ మొదలైన పండిత ప్రకాండులు కూడా సీఎస్‌డీఎస్ విస్తృత విద్యా కుటుంబంలోని వారే. రాజకీయాలు, సమాజం, సంస్కృతిపై మనదేశంలోను, ప్రపంచవ్యాప్తంగాను మేధా చర్చలలో సీఎస్‌డీఎస్ ఎందుకు ఒక ముఖ్య కేంద్రంగా ఉన్నదో ప్రస్తావిత అధ్యాపకుల జాబితా విశదం చేస్తుంది.

ప్రచ్ఛన్నయుద్ధ కాల సైద్ధాంతిక సమరంలో సీఎస్‌డీఎస్ ఒక మార్క్సిస్టేతర ఆలోచనా స్రవంతికి పేరుపొందింది. మార్క్సిస్టు భావజాలాన్ని అదెప్పుడూ వ్యతిరేకించలేదు. సామాజిక శాస్త్రాలను వలసవాద ఆలోచనలు, ప్రభావాల నుంచి విముక్తం చేసే అజెండా సీఎస్‌డీఎస్ మేధా ప్రస్థానంలో ఒక ముఖ్య భాగం. భారతీయ భాషలలో సామాజిక శాస్త్రాల అధ్యయనానికి పథ నిర్దేశం చేసింది కూడా సీఎస్‌డీఎస్ కావడం విశేషం. 1970 దశకంలో ఇందిర విధించిన ఎమర్జెన్సీని సీఎస్‌డీఎస్ తీవ్రంగా ప్రతిఘటించింది. అయితే 2014 నుంచి మారిన రాజకీయ పరిస్థితులలో ఈ సంస్థ ఉద్దేశపూర్వకంగానే తన రాజకీయ కార్యకలాపాలను తగ్గించుకున్నది.

సీఎస్‌డీఎస్‌ను బుల్డోజర్ దాడికి ఎందుకు ఎంపిక చేసుకున్నారో అర్థం చేసుకోవడం కష్టం. భారత ప్రజాస్వామ్య రాజకీయాలు, ఓటింగ్ ప్రవర్తనను అధ్యయనం చేసేందుకు 1997లో సీఎస్‌డీఎస్ ప్రారంభించిన లోక్‌నీతి కార్యక్రమమే ప్రధాన కారణమని నేను భావిస్తున్నాను. సర్వేల నిర్వహణలో ప్రామాణిక పద్ధతులకు, సమాచార నివేదనలో పారదర్శకతకు ఎటువంటి మినహాయింపులు లేకుండా నిబద్ధమై ఉన్న ఆ పరిశోధనా కార్యక్రమం గత మూడు దశాబ్దాలుగా దేశ పరిపాలనపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేందుకు విశ్వసనీయమైన ఆధారంగా ఉన్నది. పాలకుల వ్యక్తిగత అభిప్రాయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఆ పరిశోధనా పద్ధతులను మార్చడం ఎట్టి పరిస్థితులలోను జరగదు. నిరంకుశ ప్రభుత్వాలు ఇటువంటి పరిశోధనలను హర్షించవు. ప్రజల్లో అశాంతి పెచ్చరిల్లుతున్న పరిస్థితులలో ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నప్పుడు లోక్‌నీతి సర్వేలను పాలకులు సహిస్తారా? గతంలో సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్‌ను తీవ్ర ఆంక్షలకు గురి చేసినట్టుగానే ప్రపంచవ్యాప్తంగా సామాజిక శాస్త్ర జగత్తులో పేరు ప్రతిష్ఠలు ఉన్న సీఎస్‌డీఎస్‌ను కూడా పూర్తిగా కట్టడి చేస్తే విద్యావేత్తలు, మేధావులకు ఒక గట్టి సందేశాన్ని పంపవచ్చని పాలకులు భావించి ఉంటారు. సీపీఆర్, సీఎస్‌డీఎస్‌ను లక్ష్యంగా చేసుకున్నప్పుడు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించేవారికి ఎటువంటి భద్రత ఉండబోదు అన్నదే ఆ సందేశం.

సీఎస్‌డీఎస్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. దానిపై చర్యకు ఒక కారణాన్ని కనుగొనాలి. హాస్యాస్పదమైన అల్ప కారణమొకటి లభించింది. మహారాష్ట్రలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో హెచ్చు తగ్గులు అసాధారణంగా ఉన్నాయంటూ సంబంధిత గణాంకాలను ప్రొఫెసర్ సంజయ్ కుమార్ ఆగస్టు 17, 2025న సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఓటర్ల సంఖ్య పెరుగుదల, తగ్గుదలను గణించడంలో తప్పులు జరిగాయి. ఇది గ్రహించిన ప్రొఫెసర్ సంజయ్ 48 గంటలలోనే జరిగిన తప్పుకు క్షమాపణ చెప్పి, సోషల్ మీడియా నుంచి ఆ గణాంకాల పోస్ట్‌ను తొలగించారు వాటి గురించి ఆయన ఎటువంటి రాజకీయ వ్యాఖ్యలు, వ్యంగ్య విమర్శలు చేయలేదు. చాలా సౌమ్య రీతిలో ఆ సమాచారాన్ని వెల్లడించారు. అప్పటికే 'ఓట్ చోరీ'పై ప్రతిపక్షం చేస్తున్న ప్రచారాన్ని సమర్థించేదిగా ఆ సమాచారం లేదు. ఒక పరిశోధనా కార్యక్రమ సమాచారాన్ని సంస్థాగతంగా వెల్లడించడం కూడా కాదది. ఏది ఏమైనా ఆ గణాంకాలలో తప్పు దొర్లిన మాట వాస్తవం. అయితే అది ఏమంత ప్రాధాన్యమున్నది కాదు. తప్పును గ్రహించిన వెంటనే దాన్ని సరిదిద్దుకోవడం జరిగిందన్నది గమనార్హం. సీఎస్‌డీఎస్‌పై చర్యకు మరో కారణం కూడా అధికార వర్గాలకు లభించింది. ఇదీ ఏమంత ప్రాధాన్యమున్న సమస్య కానేకాదు. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియ అమలుపై నిర్వహించిన ఒక ఒపీనియన్ పోల్ ఫలితాలను సీఎస్‌డీఎస్ ఇటీవల వెల్లడించింది. ఎన్నికల సంఘం నిష్పాక్షికతపై ప్రజల విశ్వాసం గణనీయంగా తగ్గిందన్నది ఆ సర్వే ఫలితాల సారాంశం.

## ధరణి లావాదేవీలపై విచారణకు 'సిట్'..

మొదటిపేజీ తరువాయి

ఎల్‌నినో ప్రభావంతో 30 శాతానికి మించి వర్షాలు పడలేదన్నారు. "తాగు, సాగునీరు, విద్యుత్‌కు సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈనెల 20న జిల్లాల్లో ఇన్‌ఛార్జ్ మంత్రుల నేతృత్వంలో సమావేశాలు జరుగుతాయి. ఆ నివేదికలు వచ్చిన తర్వాత సీఎం రేవంత్ సమీక్షిస్తారు. కేంద్ర ప్రభుత్వానికీ నివేదిక పంపి మద్దతు కోరతాం. రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలి. దీనిపై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి నేతృత్వంలో రైతులకు అవగాహన కల్పించాలని నిర్ణయించాం.

ధరణిపై సమగ్ర విచారణకు ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్ టెండర్ ప్రక్రియ నుంచి భూభారతి ఏర్పాటు వరకు క్షుణ్ణంగా విచారణ జరుగుతుంది. ధరణితో వచ్చిన ఇబ్బందులపై మంత్రివర్గ సమావేశంలో చర్చించాం. టెండర్ ప్రక్రియ కోసం ప్రత్యేక చట్టం, విధివిధానాల సిఫార్సుకు నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్‌ను కో-ఆప్షన్ సభ్యులుగా నియమించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం విస్మరించింది. ఆ ప్రాజెక్టులో మిగిలిన పనులకు డీపీఆర్ తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నాం" అని పొంగులేటి వివరించారు.

# రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలి




పల్నాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన మెగా రుణమేళా కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి హాజరయ్యారు.

**మెగా రుణమేళా వివరాలు**

పల్నాడు జిల్లాలో 1,03,246 మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలను అందజేశారు. ఇందులో భాగంగా 15 వేల మంది డ్వాక్రా మహిళలకు, 13,355 మంది పారిశ్రామికవేత్తలకు రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలని, పల్నాడు పౌరుషానికి శక్తివంతమైన ఆయుధం ఇస్తున్నామని అన్నారు. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు తెలిపారు. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఇలా అర్హులైన వారందరికీ రుణం అందించటమే లక్ష్యమని స్పష్టం చేశారు.

**కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారం**

మహిళా సాధికారతకు ఈ క్రెడిట్ అవుట్ రీచ్ ద్వారా ప్రయోజనాలు చేకూరుతాయని సీఎం వివరించారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఆకాంక్షలు నెరవేరాయన్నారు. వీబీజీ రామ్ జీ కింద కేంద్రం నుంచి రూ.7,707 కోట్లు రాష్ట్రానికి వస్తుందని పేర్కొన్నారు. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ గా మార్చేందుకు కేంద్రం రూ.40 వేల కోట్లు ఆర్థిక సహకారం అందిస్తుందని, ప్రైవేటు పెట్టుబడులతో కలిపి ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తామని తెలిపారు. మహిళలందరికీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.

**బ్యాంకింగ్ రంగ సంస్కరణలు**

దేశంలో 10 లక్షల డ్వాక్రా సంఘాలు రూ.29 వేల కోట్ల పొదుపుతో దేశంలోనే మేటిగా నిలిచాయని చంద్రబాబు కొనియాడారు. రుణాల రీ పేమెంట్ లో 99.5 శాతంతో డ్వాక్రా మహిళలు అగ్రస్థానంలో ఉన్నారన్నారు. వారందరినీ మహిళా వ్యాపారవేత్తలుగా మార్చేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. బ్యాంకింగ్ లో నిర్మలా సీతారామన్ చాలా సంస్కరణలు తీసుకొచ్చారని, నష్టాల్లో ఉన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి సమర్థ బ్యాంకింగ్ వ్యవస్థకు దోహదం చేశారని కొనియాడారు. డిజిటల్ బ్యాంకింగ్ విప్లవం, జన్ ధన్ యోజన, జీఎస్టీ శ్లాబ్ ల కుదింపుతో పారదర్శక విధానం తెచ్చారని తెలిపారు.

**ప్రతి గ్రామానికి బ్యాంకింగ్ సేవలు**

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి గ్రామంలోనూ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని తెలిపారు. తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి బ్యాంకులు ఎన్‌పీఏల సమస్యలతో ఇబ్బందుల్లో ఉండేవని, చిన్న వ్యాపారులు అప్పులు దొరక్క నష్టపోయేవారని గుర్తుచేశారు. చిన్న వ్యాపారుల ఆర్థిక కష్టాలను గుర్తించిన ప్రధాని మోదీ, ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చి బ్యాంకుల ద్వారా వారికి సులభంగా రుణాలు అందేలా పథకాలు తెచ్చారని వివరించారు. నేడు బ్యాంకులు స్వయంగా వ్యాపారుల చెంతకే వచ్చి రుణాలు ఇస్తున్నాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

**ఆసుపత్రికి అంబులెన్స్ పంపిణీ**

ఈ మెగా రుణమేళాలో భాగంగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి రుణ మంజూరు పత్రాలను, చెక్కులను అందజేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.42.16 లక్షల విలువైన అంబులెన్స్‌ను పిడుగురాళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి అందించింది. అలాగే నాబార్డు సౌజన్యంతో డీసీసీబీకి రూ.25 లక్షల విలువైన 2 మొబైల్ డెమో వ్యాన్లు, పర్యాటక శాఖకు గ్రామీణ బ్యాంక్ తరపున రూ.14 లక్షల విలువైన 2 బ్యాటరీ వాహనాలను అందించగా, వీటిని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థినులకు రూ.17.80 లక్షల విలువైన 301 సైకిళ్లను, దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు.

**కార్యక్రమ విశేషాలు**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రజాప్రతినిధులు, బ్యాంక్ అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. సభకు ముందు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్టాళ్లను సందర్శించి, నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని నాయకులు తెలిపారు.

# పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూలై 17 :**

రాష్ట్రంలో వర్జీనియా పొగాకు కొనుగోళ్లను మరింత వేగవంతం చేసి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా అన్ని చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టోబాకో బోర్డును కోరారు. పొగాకు కొనుగోళ్ల పురోగతిపై మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్, అధికారులతో కలిసి మంత్రి టెలికాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించారు. గత నాలుగు రోజులుగా పొగాకు కొనుగోళు గణనీయంగా ఊపందుకున్నాయని, ప్రస్తుతం రోజుకు సుమారు 8.5 లక్షల కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నారని మంత్రి తెలిపారు.

**రైతులకు మెరుగైన ధరలు**

ప్రస్తుతం గరిష్ఠంగా కిలోకు రూ.250 వరకు ధర లభిస్తోందని, రైతులకు మరింత మెరుగైన ధర వచ్చేలా కొనుగోలు సంస్థలతో సమన్వయం చేయాలని టొబాకో బోర్డును మంత్రి కోరారు. కొనుగోలు సంస్థలపై సమర్థవంతమైన ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు ఇంకా అధిక ధర లభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోళ్లు మరింత వేగవంతం కావడం వల్ల రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు.

**నాణ్యత లేని పొగాకుకూ రక్షణ**

తక్కువ నాణ్యత గల పొగాకును సాగు చేసిన రైతులు నష్టపోకుండా వారికి గిట్టుబాటు ధర లభించేలా కొనుగోలు సంస్థలతో ప్రత్యేకంగా చర్చలు జరపాలని టొబాకో బోర్డు అధికారులను మంత్రి ఆదేశించారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిని నియంత్రించడం ద్వారా మాత్రమే రైతులకు స్థిరమైన గిట్టుబాటు ధరలు లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

**భవిష్యత్ ప్రణాళికలు**

భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని 2026-27 సీజన్‌లో పొగాకు ఉత్పత్తిని సుమారు 81 మిలియన్ కిలోలకు పరిమితం చేసే దిశగా వ్యవసాయ శాఖ, టొబాకో బోర్డు సమన్వయంతో రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అంతరిక్షంలోకి ప్రధాని మోదీ పోస్టుకార్డ్..

మొదటిపేజీ తరువాయి

మిషన్ ఆగమన్ వెనుక ఎందరో శాస్త్రవేత్తల కృషి, సిబ్బంది శ్రమ ఉందని పేర్కొంది. అంతే కాకుండా ఈ మిషన్‌లో తీసుకెళ్లే పేలోడ్‌లలో మైక్రోఆర్టిస్ట్ కళాకారుడు అజయ్ కుమార్ 18 క్యారెట్ల బంగారంతో రూపొందించిన చిన్న రాకెట్ ఉంది. దానిపై సీవీరామన్, విక్రమ్ సారాభాయ్, అబ్దుల్ కలామ్ సూక్ష్మ రూపాలను చెక్కారు. అవి ఒక్కొక్కటి బియ్యం గింజ పరిమాణం కంటే చిన్నగా ఉన్నాయి. కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన ఆర్ట్‌వర్క్ కాస్మిక్ బ్లూమ్ కూడా ఈ పేలోడ్‌లలో ఉంది.

ఈ ప్రయోగం విజయవంతమైతే భారత ప్రైవేట్ అంతరిక్ష రంగానికి కొత్త ఊపు లభించడంతో పాటు ప్రపంచ వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ మార్కెట్‌లో దేశానికి మరింత గుర్తింపు రానుంది. తాజా ప్రయోగాన్ని శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్)లోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ (ఎఫ్ఎల్‌పీ) నుంచి నిర్వహించనున్నారు.

# ఓటరు జాబితా నుంచి తొలగిస్తే..

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్‌లో 'సర్'పై వచ్చిన అభ్యంతరాలపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు ఎన్నికల సంఘం తో పాటు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

సర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో తమ పేరు కోల్పోయిన వారి అప్పీళ్లను ప్రత్యేక ట్రైబ్యునళ్లు పరిష్కరిస్తున్నాయి. ఈ క్రమంలో తిరస్కరణకు గురైన వ్యక్తులకు సంక్షేమ పథకాలు నిరాకరించకుండా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రసేన్‌జిత్ బోస్ అనే వ్యక్తి సుప్రీం కోర్టు(గాబజూతీవఎవ జశీబతీ)లో పిటిషన్ దాఖలు చేశారు. ఓటరు జాబితాలో పేరు తొలగించిన వెంటనే.. ప్రజా పంపిణీ వ్యవస్థ (గాణూ)తో పాటు పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు సంబంధిత వ్యక్తికి అందకుండా బెంగాల్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. దాదాపు 34లక్షల అప్పీళ్లు ట్రైబ్యునళ్ల ముందు పెండింగు దశలోనే ఉన్నాయని.. ఇప్పటివరకు కేవలం 38 వేల అప్పీళ్లకు మాత్రమే పరిష్కారం లభించిన విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ పిటిషన్‌ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. దీనిపై ఇప్పటికే (బిహార్ 'సర్' విషయంలో) క్లారిటీ ఇచ్చామని పేర్కొంది. ఎన్నికల సంఘానికి కేవలం ఓటరు జాబితా, పర్యవేక్షణ అధికారం మాత్రమే ఉందని, పౌరసత్వాన్ని నిర్ణయించలేదని మరోసారి స్పష్టం చేసింది. పౌరసత్వంపై అనుమానంతో ఎవరినైనా ఓటరును జాబితా నుంచి తొలగిస్తే.. వారి పౌరసత్వ హోదాను నిర్ధరించుకునేందుకు ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఈసీపైనే ఉంటుందని తెలిపింది. 'సర్' పర్యవసానాలపై దాఖలైన ఈ పిటిషన్‌ను జులై 25కు ముందే లిస్టు చేస్తామని పేర్కొంది.

# భూమి కొన్నంత మాత్రాన..

మొదటిపేజీ తరువాయి

ఆస్తులు కొనుగోలు చేసినంతమాత్రాన ఇక్కడి పౌరులు కాలేరని స్పష్టం చేసింది. చొరబాటు ఆరోపణలతో నసీర్ మొల్లా అనే వ్యక్తిని బెంగాల్ (ఔవర్ దీవఅస్త్ముశ్రీ) పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. ప్రస్తుతం నిర్బంధ కేంద్రంలో ఉన్నాడు. ఈ క్రమంలో నసీర్ భారత పౌరుడేనని పేర్కొంటూ అతడి తరఫున బంధువు కలకత్తా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వం మాత్రం అతడు విదేశీయుడని, ఈ విషయాన్ని ఆయనే స్వయంగా అంగీకరించినట్లు వాదించింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. భారత పౌరుడు అని నిరూపించుకునేందుకు సంబంధిత దస్త్రాలను అందించాలని సూచించింది.

అయినప్పటికీ.. భూమి కొనుగోలుకు సంబంధించి డాక్యుమెంట్లు మినహా ఇతర ఏ దస్త్రాలనూ నసీర్ కోర్టుకు సమర్పించలేకపోయాడు. దీంతో అవి పౌరసత్వాన్ని రుజువు చేసుకునే పత్రాలు కావని పేర్కొన్న న్యాయస్థానం .. చివరి అవకాశం ఇచ్చింది. జులై 20లోగా డాక్యుమెంట్లను అందించాలని స్పష్టం చేసింది.

# అమృత్ పథకంలో మంగళగిరి స్టేషన్ ఆధునీకరణ

మొదటిపేజీ తరువాయి

దేశాన్ని ఏకం చేసే ఏకైక అతిపెద్ద సంస్థ రైల్వే మాత్రమే. గతంలో రైల్వే వ్యవస్థలో తీవ్ర ఆలస్యాలు, భద్రతా లోపాలు ఉండేవి. కానీ నేడు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో 'కవచ్' ఆటోమేటిక్ ప్రొటెక్షన్ వంటి అత్యాధునిక సిస్టమ్స్‌తో దేశంలో అపూర్వమైన రైల్వే విప్లవం నడుస్తోంది. మంగళగిరి నియోజకవర్గానికి రైల్వే పరంగా మరింత ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక్కడ మరిన్ని రైళ్లు ఆగేలా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ చూపాలని కోరుతున్నా. మంగళగిరిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక పథకం తీసుకురావాల్సిన అవసరముంది. ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే కలిసికట్టుగా పనిచేస్తే నియోజకవర్గ అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించడానికి నేడు మంగళగిరి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు చూడాలని సీఎం చంద్రబాబే స్వయంగా కుప్పం నేతలకు చెప్పారు. రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. దీనికోసం రైల్వే, రోడ్డు, ఎయిర్ లైన్ రవాణా వ్యవస్థల అనుసంధానం ఎంతో అవసరం. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, సాంకేతికంగా వేగంగా అభివృద్ధి చేస్తున్నాం. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాల వైపు చూడాల్సిన అవసరం లేకుండా చేస్తాం' అని లోకేశ్ అన్నారు.

# మంథనిలో న్యాక్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్...

మొదటిపేజీ తరువాయి

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్మాణ రంగానికి అవసరమైన అత్యుత్తమ మానవ వనరుల్ని తీర్చిదిద్దడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను యువత అందిపుచ్చుకునేలా అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ ఇక్కడ లభించనుంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సుల ద్వారా శిక్షణార్థులకు స్వయం ఉపాధితో పాటు ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక న్యాక్ సెంటర్ ను మంథనికి కేటాయించడంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్మాణ రంగంలో ఉత్తర తెలంగాణ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణను అందించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా ఈ కేంద్రం వారధిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల స్పెషల్ డ్రైవ్

**కల్తీనెయ్యి స్వాధీనం చేసుకున్న అధికారులు**

**కమిషనర్ సంగీత సత్యనారాయణ వెల్లడి**

రాష్ట్రంలో కల్తీ నెయ్యి తయారీ, విక్రయాలపై ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ ఉక్కుపాదం మోపింది. నెయ్యిలో పామాయిల్, వనస్పతి వంటి ఇతర పదార్థాలు, కొవ్వులు కలుపుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా జూలై 14, 15 తేదీల్లో పోలీసుల సమన్వయంతో విస్తృత తనిఖీలు నిర్వహించామని ఫుడ్ సేఫ్టీ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యానారాయణ తెలిపారు. కొన్ని లైసెన్స్ పొందిన సంస్థలు తయారు చేసిన నెయ్యిలో ఇతర కొవ్వులు కలిపినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించగా, మరికొన్ని సంస్థలు ఎలాంటి లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేకుండానే నెయ్యి తయారీ, విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు గుర్తించారు. సంబంధిత సంస్థల నుంచి నెయ్యి నమూనాలు సేకరించి టెస్టింగ్ కోసం పంపించామని, పరీక్షల ఫలితాల ఆధారంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ఫుడ్ ప్రొడక్ట్స్ స్టాండర్డ్స్ అండ్ ఫుడ్ అడిటివ్స్) రెగ్యులేషన్స్ ప్రకారం నెయ్యిలో 99.5 శాతం పాల కొవ్వు ఉండాలి. తేమ శాతం 0.5 శాతానికి మించకూడదు. నెయ్యిలో పామాయిల్, వనస్పతి వంటి వృక్షజన్య కొవ్వులను కలపడం ఫుడ్ సేఫ్టీ అండ్

స్టాండర్డ్స్ చట్టం?2006 ప్రకారం నిషేధం అని ఆమె వివరించారు. ల్గ÷దరాబాద్ క్యూర్ ప్రాంతంలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో 14 సంస్థల్లో తనిఖీలు చేపట్టారు. 15 నెయ్యి సాంపిల్స్‌ను సేకరించారు. వినియోగానికి పనికిరాదని గుర్తించిన 60 కిలోల నెయ్యి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. 850 కిలోల అనుమానాస్పద కల్తీ నెయ్యి స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులను ప్రయోగశాల నివేదికలు వచ్చే వరకు భద్రపరిచి, నివేదికల్లో కల్తీ నిర్ధారణైతే సంబంధిత ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ

# సైబర్ నేరాలపై ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి

- సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలి సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**జనసముద్రం న్యూస్ జులై:17 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి**

ఉబ్బనపల్లి ప్రసాద్ సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు ముందుగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుంచి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు

పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల సంరక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల షెడ్‌ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అధికారులకు అలాగే సిబ్బందికి పలు సూచనలు



చేశారు

పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని ఎస్పీ సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు

సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల నమోదు దర్యాప్తు సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా అప్‌డేట్ చేయాలని సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య అందుబాటులో ఉన్న సాంకేతిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు

పోలీస్ స్టేషన్‌లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన



చర్యలు తీసుకోవాలని సూచించారు

ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతరం సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు డయల్--100కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి వేగంగా చేరుకుని బాధితులకు అండగా నిలవాలని తెలిపారు

పోలీస్ స్టేషన్‌లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీతో పాటు అధికారులు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ సీఐ ఆర్ వెంకటేశ్వర్లు ఎస్సై రమాదేవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 17, 2026:మంచిర్యాల**

జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 4వ వార్డులో మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి, మందమర్రి మున్సిపాలిటీలోని 19వ వార్డులో మండల తహసిల్దార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 3వ వరకు పొడిగించిందని, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని



అధికారులకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు. నింపిన ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని, అర్హత గల ఓటర్లు స్వయంగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం



చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఇంటర్మీడియట్ కు ఆధునికరించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై నిషేధం -- ఉల్లంఘిస్తే రూ.10 వేల జరిమానా


- వల్భాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం కీలక నిర్ణయం

**ఎల్కతుర్తి, జూలై 17(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో మద్యపాన నియంత్రణకు గ్రామ పంచాయతీ పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకుంది. శుక్రవారం గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత అధ్యక్షతన, ఉపసర్పంచ్ అంబాల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో 18-7-26 నుండి గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సర్పంచ్ పొనగంటి శ్వేత, ఉపసర్పంచ్ అంబాల అనిల్ మాట్లాడుతూ గ్రామంలో గల్లీ గల్లీకి బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. మద్యానికి బానిసలై ఎంతోమంది యువకులు, కుటుంబ పెద్దలు సోమరిపోతులుగా మారుతున్నారని, కుటుంబ కలహాలు పెరుగుతున్నాయని, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, కొందరు ప్రాణాలు కోల్పోవడంతో పలువురు మహిళలు విధవరాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక గ్రామంలో చిన్న చిన్న



గొడవలు, శాంతిభద్రతల సమస్యలకు కూడా అక్రమ మద్యం విక్రయాలే ప్రధాన కారణమవుతున్నాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇకపై వల్భాపూర్ గ్రామంలో ఎలాంటి బెల్ట్ షాపులు నిర్వహించరాదని పాలకవర్గం స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి గ్రామంలోని బెల్ట్ షాపుల నిర్వాహకులు పూర్తిగా సహకరించాలని కోరింది. తీర్మానాన్ని ఉల్లంఘిస్తూ ఎవరైనా గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహించినట్లు గుర్తిస్తే, సంబంధిత వ్యక్తిపై గ్రామ పంచాయతీ తరఫున రూ.10,000 వేలు జరిమానా విధించాలని పాలకవర్గం నిర్ణయించింది. పాలకవర్గం తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామ మహిళలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొని, కుటుంబాలు సుఖసంతోషాలతో జీవించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం


గ్రామ పంచాయితీ కార్యాలయము, వల్భాపూర్

కోసం తీసుకున్న ఈ తీర్మానానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మహిళలు విజ్ఞప్తి చేశారు.

# కిరాణా దుకాణాల్లో మద్యం, పొగాకు నిషేధిత వస్తువులు విక్రయిస్తే రూ.20 వేల జరిమానా

- సమాచారం అందించిన వారికి రూ.5 వేల నగదు బహుమతి

**ఎల్కతుర్తి జూలై 17(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీ గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అంబాల రాజు కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గ్రామంలోని కిరాణా దుకాణాల్లో మద్యం, పొగాకు ఉత్పత్తులు సహా ఇతర ప్రాణాంతక నిషేధిత వస్తువుల విక్రయాలను పూర్తిగా నిషేధిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంబాల రాజు కుమార్ మాట్లాడుతూ గ్రామంలో నిషేధిత వస్తువులు విక్రయిస్తున్నట్లు గుర్తించిన వ్యాపారులపై రూ.20 వేల జరిమానా విధించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే అలాంటి అక్రమ విక్రయాలపై సమాచారం అందించి గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువచ్చిన వారికి ప్రోత్సాహకంగా రూ.5 వేల



నగదు బహుమతి అందజేయనున్నట్లు వెల్లడించారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని, ఈ నెల 26వ తేదీ నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని గ్రామపంచాయతీ పాలకవర్గం తెలిపింది. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి గబ్బేటి స్వామి, ఉపసర్పంచ్ కోరే లావణ్య, వార్డు సభ్యులు కడారి సుధాకర్, నక్క రాకేష్, కడారి విమేజా, అంగన్‌వాడీ టీచర్ ఎడ్ల రజిత, ఆశా వర్కర్ కడారి మాధవి, గ్రామ వీవో అధ్యక్షురాలు గొర్రె శ్రీలత, సీఏ తాడూరి సుమలత, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కడారి రాజారాం, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అంబాల రమేష్, కోరే ఐలుమల్లు, నక్క వనమ్మ, రజితతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయంలో మూడో రోజు వైభవంగా శాకంభరీ నవరాత్రులు





**హనుమకొండ జూలై 17(జనసముద్రం)**

వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు మూడో రోజు శుక్రవారం భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యాహ్నిక కార్యక్రమాలు క్షీరాన్న నివేదన, నీరాజనం, మంత్రపుష్పంతో ముగిశాయి. మహోత్సవాల్లో భాగంగా దశ మహావిద్యల కాళీ క్రమం, షోడశీ క్రమాన్ని అనుసరించి ఉదయం అమ్మవారిని "కుల్లా" అలంకారంలో, సాయంత్రం "నిత్యక్లిన్నా" అలంకారంలో అలంకరించి విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. పురాణాల ప్రకారం వరాహమూర్తిలోని వారాహి శక్తి స్వరూపమే కుల్లా మాత అని, భూమిని ఉద్ధరించి సకల సస్యసంపదను అభివృద్ధి చేసి సమస్త ప్రాణికోటిని రక్షించే దైవశక్తిగా ఆమెను ఆరాధిస్తారని వివరించారు. కుల్లా మాతను, నిత్యక్లిన్నా దేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే శత్రుబాధలు తొలగి ఐశ్వర్యం, శుభఫలితాలు కలుగుతాయని తెలిపారు. శుక్రవారం కావడంతో భద్రకాళీ అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యనిర్వహణాధికారి రామల సునీత మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# తర్నికల్ తండా విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

- విద్యార్థుల చదువుకు చేయూత
- 10 మందికి ఉచిత సైకిళ్లు పంపిణీ

గొడుగు పరమేష్

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జూలై 17**

కల్వకుర్తి మండలం తర్నికల్ లో విద్యాభ్యాసానికి చేయూతనిస్తూ,పాఠశాలకు వెళ్లే ప్రయాణాన్ని సులభతరం చేయాలనే ఉద్దేశంతో తర్నికల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం 10 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. తర్నికల్ తండా నుంచి ప్రతిరోజూ పాఠశాలకు దూరం ప్రయాణిస్తూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను గుర్తించి,వారి చదువుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సైకిళు అందుకున్న విద్యార్థులు,తల్లిదండ్రులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ



నిర్వాహకుడు గొడుగు పరమేష్ మాట్లాడుతూ,విద్యార్థుల అభివృద్ధే గ్రామాభివృద్ధికి పునాది. చదువుకోవాలనే సంకల్పం ఉన్న ప్రతి విద్యార్థికి మన వంతు సహాయం అందించడం సామాజిక బాధ్యత. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి గొడుగు పరమేష్,గొడుగు రామకృష్ణ (అమెరికా)గారెల శ్రీకృష్ణ(భారత ఆర్మీ)ఆర్థిక సహకారం అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యువత, తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు పాల్గొని దాతలను అభినందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.

# జయహో జగిత్యాల పోలీస్..





**జగిత్యాల జిల్లా (జన సముద్రం) జూలై 17**

జగిత్యాల పట్టణంలో వివిధ ప్రాంతాలలో తిరుగుతున్న మానసిక వికలాంగులను దాదాపు పది నుండి 15 మంది మానసిక వికలాంగులకు జగిత్యాల పట్టణ పోలీసులు చేయూతనిచ్చారు...

పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల అనుసారం డిఎస్పి సూచనల మేరకు పట్టణంలో వివిధ ప్రాంతాలలో మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న దాదాపు 14 మంది మానసిక వికలాంగులను గుర్తించి వారికి స్నానం చేయించి క్షవరము తీసేయించి ప్రాథమిక వైద్య పరీక్షల నిర్వహించి, అల్పాహారం మరియు నూతన వస్త్రాలు అందివ్వడం జరిగిందని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి నిజమైన మానసిక వికలాంగులు అని నిర్ధారించిన తర్వాత కోర్టులో హాజరు పరిచి ఆ తర్వాత వారిని చికిత్స నిమిత్తము హైదరాబాదులోని ప్రభుత్వ ఎర్రగడ్డ ప్రధాన ఆసుపత్రికి తరలిస్తున్నామని

వారు తొందరగా చికిత్సకు స్పందించి త్వరగా కోలుకొని వారి కుటుంబ సభ్యులతో గడపాలని ఆయన ఆశించారు

ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్, పట్టణ ఎస్సై సుప్రియ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై మల్లేశం

పోలీసులు చేసిన ఈ విందుతున్న కార్యక్రమానికి చికిత్సల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# విద్యార్థినికి పాపిశెట్టి రామ్ ఆర్థిక చేయూత



**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధికి చెందిన నాగోజు శివాని, సురేందర్ చారి. దంపతుల కుమార్తె హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మాస్టర్ ఇన్ పబ్లిక్ హెల్త్ (ఫీూ) కోర్సులో సీటు సాధించిన సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు 5 వార్డు కౌన్సిలర్. పాపిశెట్టి రాము. ఆర్థిక సహాయం అందజేశారు. కార్పెంటర్‌గా పనిచేస్తున్న సురేందర్ చారి కుటుంబానికి ఉన్నత విద్యాభ్యాసంలో అండగా నిలుస్తూ ఈ సహాయాన్ని అందించిన రాము. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలతో అభినందించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకూడదని, విద్యార్థులకు చేయూత అందించడం సమాజ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాము మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, శిరమోని రమేష్ యాదవ్ తదితరులు పాల్గొని విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా జరిగిన పిడుగురాళ్ల వాసవి జాగృతి క్లబ్ ప్రమాణ స్వీకారం మహోత్సవం

**జనసముద్రంన్యూస్, పిడుగురాళ్ళ, జూలై 17;**

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కళ్యాణ మండపం నందు వాసవి జాగృతి క్లబ్ పిడుగురాళ్ల నూతన శాఖ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నాగసూరి మురళీ మోహన్ రావు పాల్గొని మాట్లాడుతూ.. ఇంటర్నేషనల్ లైఫ్ లాంగ్ మెంబర్లకు అభయ మస్తు పథకం ఒక వరం లాంటిది ఇది అందరూ కూడా సద్వినియోగం చేసుకోగలరు. వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లో అనేక పథకాలు ఇమిడి ఉన్నవి తెలిపారు, క్లబ్బులు అంచెలంచెలుగా ఎదుగుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇంటర్నేషనల్ లోనే ఒక గుర్తింపు వచ్చే విధంగా పనిచేయడం జరుగుతుందని తెలియజేశారు. చార్టెడ్ గవర్నర్ రంగా రత్నశ్రీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంస్థలో ఉన్న లైఫ్ లాంగ్ మెంబర్ల అయిన మహిళలకు ఈ సంవత్సరం



గుంటూరులో "మగువా మగువా" అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు, ఆత్మీయ అతిథి వైస్ గవర్నర్ భవిరిశెట్టి రామారావు మాట్లాడుతూ.. పేద ఆర్యవైశ్య కుటుంబాల కొరకు సహకారి అనే పథకం వడ్డీ లేని రుణాన్ని అందించడం జరుగుతుంది అని తెలియజేశారు. క్లబ్బు చార్టెడ్ ప్రెసిడెంట్ అత్తులూరి రాము మాట్లాడుతూ.. జాగృతి ఇంటర్నేషనల్ లో అనేక పథకాలు ఉన్నవని అవన్నీ కూడా అందరికీ తెలియజేసి సేవా కార్యక్రమాలతో అందరిని కలుపుకొని ఒక మంచి గుర్తింపు పొంది పిడుగురాళ్ల క్లబ్బు ఒక గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి గుండా నారాయణ, ట్రెజరర్ ఆత్మకూరి కృష్ణ ప్రసాద్ మరియు వైస్ ప్రెసిడెంట్ లు అన్ని కమిటీల చైర్మన్లు, డైరెక్టర్లు నూతనంగా చేరిన లైఫ్ లాంగ్ మెంబర్లు 40 మంది సభ్యులతో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ట్రైనింగ్ ఆఫ్ ప్రోగ్రామ్ ఛైర్మన్ తుమ్మల వెంకట సాయి నాగభూషణం, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ లు గ్రంధి హనుమంతరావు, గుడివాడ రవీంద్ర కుమార్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ముచ్చర్ల రామ కోటేశ్వరరావు, జాగృతి జిల్లా ముఖ్య నాయకులు, పిడుగురాళ్ల పట్టణ ఆర్యవైశ్య నాయకులు, ఆర్యవైశ్య మహిళల సంఘ సభ్యులు, పిడుగురాళ్ల జాగృతి క్లబ్ లైఫ్ లాంగ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు దార్శనికత, నిర్మలమ్మ సాయం పల్నాడుకు ఒక వరం లాంటిది..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 17;**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలమ్మ అందిస్తున్న ఆర్థిక సాయం పల్నాడు ప్రజలకు ఒక వరమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి వెల్లడించారు. శుక్రవారం నరసరావుపేట వేదికగా జరిగిన క్రెడిట్ అవుట్ రిచ్ కార్యక్రమం దిగ్విజయవంతం అయ్యిందని ఆయన మీడియాకు తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డులు, వ్యయసాయ అనుబంధ, ఆక్వారంగం, డ్వాక్రా సంఘాలు, ముద్ర, పీఎంఈజీపీ, గృహ నిర్మాణం, వాహన రుణాలు, విద్యా, పీఎం సూర్యఘర్, వ్యాపార ప్రోత్సాహకాలు వంటి పలు రంగాల్లోని దాదాపు 1,03,246 మంది లబ్దిదారులకు రూ. 3,216 కోట్ల మేర రుణాలను సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి నిర్మల



సీతారామన్ చేతులు మీదిగా అందచేయడం ఒక చరిత్ర అని కొనియాడారు. గతంలో ఎన్నడూ లేదని విధంగా ప్రజలు వారి కాళ్లపై వారు నిలబడేలా ఆర్థిక భరోసా కల్పించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ప్రశంసించారు. మాచర్ల నియోజకవర్గం నుంచి దాదాపు పీఎం అజయ్, ట్రైకార్, బ్యాంకు లింకేజీ వంటివి దాదాపు 267 మంది లబ్ధిదారులకు రూ.70 కోట్లకు పైగా రుణాలను అందజేశామని వివరించారు. ఏపీలో ఇప్పటికే ఒకవైపు అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుంటే.., మరోవైపు ఉద్యోగ,ఉపాధి, స్వయం ఉపాధి రంగాలు గాడినపడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. భారీ జనసంద్రోహం నడుమ జరిగిన అతి భారీ రుణమేళా దేశంలోనే అత్యతం ప్రాధాన్యతను సంతరించుకుని, ఆదర్శంగా నిలిచిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రుణామేళా విజయవంతంలో ప్రముఖ పాత్ర పోషించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# భద్రాచలం రామాలయం ఆస్థాన పురోహిత నియామకంలో వైదిక బ్రాహ్మణ సమాజం ఉసురుపోసుకున్న దేవాదాయ శాఖ.

- శుక్రవారం రామభక్త ఆంజనేయ స్వామికి మాకు న్యాయం చేయమనిదరఖా స్తుసమర్పించి ఆ దరఖాస్తును ఈవో కార్యాలయంలో అందజేసిన పురోహితులు.

**జన సముద్రం న్యూస్ జూలై 17 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ఆస్థాన పురోహితునిగా వైదిక బ్రాహ్మణ సమాజానికి చెందిన వారు వందల సంవత్సరాలుగా ఆస్థాన పురోహితుని బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రామాలయంలో ఆస్థాన పురోహితులు రిటైరై సుమారు నాలుగు4 సంవత్సరాలు అవుతోంది రిటైర్ అయినప్పటి నుండి ఆస్థాన పురోహితుని పోస్టు భక్త రామదాసు గారి





కాలం నుండి ఆనవాయితీగా వైదిక బ్రాహ్మణుల నే నియమించడం జరుగుతూ వస్తోందని, కావున ఈసారి కూడా ఆస్థాన పురోహితునిగా వైదిక బ్రాహ్మణులనే ఎంపిక చేయాలని రామాలయం ఈవో నుండి దేవాదాయ కమీషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ మంత్రి, మరియు ముఖ్యమంత్రి వరకు అనేక రూపాలలో విజ్ఞప్తులు చేయడం జరిగిందని, న్యాయం జరగకపోవడంతో హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. ఈవివాదం న్యాయస్థానంలో ఉన్న0 దున్న ఆస్థాన పురోహిత పోస్టు నియామకం నిలుపుదల చేయాలని పైన తెలిపిన వారికి లిఖితపూర్వక విజ్ఞప్తులు చేయడం జరిగింది.ఇదిఇలా ఉండగా గత నాలుగేళ్లుగా ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికీ జూలై 16వ తేదీ ఇచ్చిన నియామక ఉత్తర్వులలో ఆస్థాన పురోహితుని పోస్టు గత ఆనవాయితీ ప్రకారం వైదిక బ్రాహ్మణులకు కేటాయించకుండా దేవాదాయ శాఖ వారు వైదిక బ్రాహ్మణ సమాజం ఊసురుపోసుకున్నారని,దీంతో లక్షలాదిమంది వైదిక బ్రాహ్మణ సమాజం వారు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల రవికుమార్ భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ప్రధాన కార్య దర్శి పవన్ కుమార్ శర్మ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనేస్పందించి ఆస్థాన పురోహిత నియామకం నిలుపుదల చేసి గత ఆనవాయతీ ప్రకారం వైదిక బ్రాహ్మణ సమాజానికి చెందిన సమర్ధుడైన పౌరోహితుని నియమించాలని భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ శర్మ, సత్యప్రసాద్ శర్మ, సుందర రామ శాస్త్రి, కదంబరి కృష్ణ శర్మ, బుక్కపట్నం. తేజాచార్య, రాజా శర్మ, శ్రీరామ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# జీవియంశి కమిషనరీ కి వినతి పత్రం సమర్పించిన పెందుర్తి జోన్ పారిశుధ్య కార్మికులు

**జనసముద్రం న్యూస్,పెందుర్తి,విశాఖపట్నం, జూలై18,**

సంక్షేమం కోసం, జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గొలగాని అప్పారావు పాల్గొని మాట్లాడుతూ, పారిశుధ్యం అప్కాస్ వర్కర్ను గత ఐదు సంవత్సరాల క్రితం వారసత్వం పోస్టులు ఇచ్చినవాళ్లు కి ఈ ఎస్ ఐ కార్డు ఇవ్వలేదు. వైద్యం అందటం లేదు. ప్రైవేట్ హాస్పటల్ కు వెళ్లలేక అనారోగ్యంతో బాధపడుతున్నరు





ప్రతినెల కార్మికుల జీవితం నుండి ఈఎస్ఐ కోసం కొంత సొమ్ము కట్టింగ్ చేస్తున్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఎవరిని సహాయం అడిగినా ఫలితం దక్కటం లేదు అని అన్నారు. అలాగే ప్రజా ప్రతినిధుల ద్వారా డైలీ వేజ్ కార్మికులగా 88వ వార్డులో పనిచేస్తున్న వాళ్లకి గత 15 నెలల నుండి బకాయి జీతాలు చెల్లించటం లేదు అని అన్నారు అప్పలనాయుడు ఏఎంఓహెచ్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, శానిటరీ సూపర్వైజర్ రమణ, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆయితి కృష్ణ, కంప్లైంట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి రూ. 2 లక్షల విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు ద్వారా రూ. 2,02,032 /- సమకూరింది. శుక్రవారం దమ్మపేట వాస్తవ్యులు . పసుమర్తి రామలింగం కుటుంబ సభ్యులు రూ.1,00,016/- విరాళాన్ని మరొక భక్తుడు భోగాపురం వాస్తవ్యులు కే. సత్యనారాయణ దంపతులు



1,02,016 /- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు, దాతలను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.



# మాజీ వైస్ ఎంపీపీ కుమారుని పరామర్శించిన ఎమ్మెల్యే మద్దిపాటి.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ జంగా ప్రసాద్ రెడ్డి కుమారుడు ఇటీవల అనారోగ్యానికి గురై, ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ,గుణ్ణంపల్లిలోని ఆయన నివాసానికి చేరుకున్నారు. ఆయన జంగా ప్రసాద్ రెడ్డి కుమారుని ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ, ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో రాష్ట్ర



కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్,ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, గుండంపల్లి సొసైటీ చైర్మన్ అక్కిసెట్టి సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు చాట్రాది శ్రీనివాసరావు, గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి భరత్, మాజీ సొసైటీ చైర్మన్ మాకిరెడ్డి దొర రెడ్డి మరియు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నం సబ్-స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూలై 17/ జనసముద్రం న్యూస్ :**

అత్యవసర మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పురుషోత్తపట్నం 33/11 కేవీ సబ్-స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం, రామచంద్రపురం, వంగళపూడి, సింగవరం గ్రామాలకు.. దేవీపట్నం మండలంలోని అంగుళూరు, గండిపోచమ్మ గ్రామాలకు కరెంట్ ఉండదు. అలాగే సత్యసాయి డ్రింకింగ్ వాటర్, తొర్రిగడ్డ పంపింగ్ స్కీం, పోలవరం కెనాల్ సర్వీస్‌తో పాటు పరిధిలోని వ్యవసాయ బోర్లకు కూడా విద్యుత్ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేయండి : మండల వ్యవసాయాధికారి గౌరీదేవి

**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూలై 17/ జనసముద్రం న్యూస్ :**

ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు వరిపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని మండల వ్యవసాయాధికారి ఏ.గౌరీదేవి సూచించారు. నీటి లభ్యతను బట్టి జొన్న, సజ్జ, రాగులు, పెసర, మినుము, కంది, నువ్వులు వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని ఆమె కోరారు. నేల స్వభావం, నీటి వనరులకు తగిన పంటల ఎంపిక కోసం రైతులు స్థానిక రైతు సేవా కేంద్రం లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి, శాస్త్రీయ పద్ధతుల ద్వారా మంచి దిగుబడులు సాధించాలని ఆమె పేర్కొన్నారు.

# నర్సరావుపేటకు తరలివెళ్లిన మాదినేటి శాంతి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 17;**

పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని కోడెల శివప్రసాద్ స్టేడియంలో జరిగే రుణమేళా సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సభకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్న సందర్భంగా మాచర్ల పట్టణం నుంచి భారీ జనసమీకరణతో పల్నాడు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మాదినేటి శాంతి తరలివెళ్ళటం జరిగింది.



# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు బొమ్మిడి నాయకర్, సునిల్ పరామర్శ





**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని క్షేమంగా తిరిగి వచ్చిన సందర్భంగా, హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని ప్రజాసేవలో మరింత చురుకుగా కొనసాగాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆకాంక్షించారు.

# నర్సరావుపేట లో జరిగిన భారీ బహిరంగ సభ కు తరలి వెళ్ళిన కారంపూడి టీడీపీ నాయకులు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూలై 17;**

నర్సరావుపేట పట్టణంలోని కోడెల శివప్రసాదరావు స్టేడియంలో రుణమేళా సందర్భంగా జరిగే కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు నాయుడి భారీ బహిరంగ సభకు కారంపూడి పట్టణ టిడిపి నాయకులు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# రాజంపేట రెవెన్యూ భూ సమస్యల పరిష్కార వేదికలో ఒంటిమిట్ట భూ ఆక్రమణలపై ఫిర్యాదుల వెల్లువ

●జాయింట్ కలెక్టర్ దృష్టికి గంగపేరూరు, పెన్నపేరూరు భూ వివాదాలు -- టాస్క్‌ఫోర్స్‌తో సమగ్ర విచారణకు హామీ

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 17:

రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాజంపేటలో నిర్వహించిన రెవెన్యూ భూ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ నిధియా మీనా, ఐఏఎస్, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, ఐఏఎస్, తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆరు మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు, బాధితులు పెద్ద ఎత్తున పాల్గొని తమ భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండలానికి సంబంధించిన భూ ఆక్రమణల అంశాలు ప్రధాన చర్చగా మారాయి. గంగపేరూరు గ్రామంలోని చిన్న చెరువు భూములపై జరిగిన ఆక్రమణలు, మండలంలోని పలు గ్రామాల్లో వైసీపీ నాయకులపై వచ్చిన భూ ఆక్రమణ ఆరోపణలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన





నివేదికను జాయింట్ కలెక్టర్‌కు బాధితులు సమర్పించారు. గతంలో అందజేసిన ఫిర్యాదులతో పాటు, తాజాగా వెలుగులోకి వచ్చిన సుమారు 46 ఎకరాల ప్రభుత్వ భూముల ఆక్రమణల వివరాలను కూడా ఆధారాలతో సహా వివరించారు.

ఈ ఫిర్యాదులపై స్పందించిన జాయింట్ కలెక్టర్, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించడంతో పాటు, ఒంటిమిట్ట తహసీల్దార్ నుంచి పూర్తి వివరణ కోరినట్లు సమావేశంలో వెల్లడైనట్లు సమాచారం. అదేవిధంగా పెన్నపేరూరు గ్రామంలో అసైన్డ్ భూముల సమస్య కూడా సమావేశంలో ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వం గతంలో వంద మందికి పైగా లబ్ధిదారులకు అసైన్డ్ భూములు కేటాయించినప్పటికీ, ప్రస్తుతం ఆ భూముల్లో దాదాపు 200 ఎకరాలను వైసీపీ నాయకులు అక్రమంగా ఆక్రమించుకున్నారని బాధిత మహిళలు ఆరోపించారు. సుమారు 20 మంది మహిళలు స్వయంగా హాజరై తమ సమస్యలను జాయింట్ కలెక్టర్‌కు వివరించి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన జాయింట్ కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజల తరఫున సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చమర్తి జగన్ మోహన్ రాజును పలువురు ఘనంగా సన్మానించారు. ఆరు మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజంపేటలో నిర్వహించిన ఈ రెవెన్యూ వేదిక ద్వారా ముఖ్యంగా ఒంటిమిట్ట మండలంలోని భూ ఆక్రమణలు, అసైన్డ్ భూముల పరిరక్షణ, చెరువు భూముల వివాదాలు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడం విశేషంగా నిలిచింది. ఈ అంశాలపై విచారణ అనంతరం ఎలాంటి చర్యలు తీసుకుంటారనే దానిపై బాధితులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# గాండ్లపెంట సూర్య రిపోర్టర్ బాలరాజు పై కదిరి సీఐ నాగేందర్ పై తాసిల్దార్ ఆఫీస్ లో ఫిర్యాదు

జనసముద్రం న్యూస్ అమడగూరు 17/07/2026

సత్య సాయి జిల్లా ఆమడగూరు మండలం ప్రింట్ మీడియా బృందం మరియు విలేకరులు అందరూ కలిసి కదిరి రూరల్ సిఐ నాగేంద్ర పై తాసిల్దార్ కు ఫిర్యాదు గాండ్లపెంట మండలం కట్టారుపల్లికి చెందిన సూర్య రిపోర్టర్ బాలరాజు సూర్య పేపర్ సంస్థలు పనిచేస్తున్నాడు ప్రజలకు ప్రభుత్వానికి అండగా నిలిచి పనిచేసేవాడు జర్నలిజం అంటారు అలాంటి జర్నలిస్టుల పైన ప్రభుత్వ అధికారులు గానీ రాజకీయ నాయకులకు స్వచ్ఛంద సంస్థల వారు గాని జర్నలిజం అంటే ఎంతో గౌరవం జర్నలిజం అంటే అలాంటి విలేఖరి గాండ్లపెంట మండలం సూర్య దినపత్రికలో పనిచేస్తూ ఉన్న బాలరాజు కట్టారుపల్లి ఊర్లో వారి ఇంటి ఎదురుగా ఏదో ప్రమాదం జరిగితే ఆ ప్రమాదంపై ఉన్న



వ్యక్తులను ఆదరించి మానవత్వంతో సహాయం చేస్తున్న బాలరాజు సూర్య రిపోర్టర్ పైన రూరల్ సీఏ నాగేంద్ర అదే రోడ్డు మీద వెళ్తుండగా సహాయం చేసే వారికి సహకరించగా వారిపైనే దుష్ప్రచారం అనుచిత వ్యాఖ్యలు చేసి వారిని బెదిరించడం వల్ల సార్ నేను సూర్య దినపత్రిక విలేఖరి సార్ అని చెప్పిన వినకుండా అతనిపైన వాగ్వాదానికి వెళ్ళినారు ప్రభుత్వంపై బాధ్యతహితంగా ఉండాల్సిన ఒక ఉన్నతమైన అధికారి ఇలా ప్రవర్తిస్తే ప్రజలకు ఏ విధంగా సహకరిస్తాడో ఎంతవరకు న్యాయం చేస్తాడు అనే భావనతో మీడియా మిత్రులందరూ కదిరి రూరల్ సీఐ నాగేందర్ పై జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా తాసిల్దార్ ఆఫీసులో డిఎస్పి ఆఫీసులో మీడియా మిత్రులు పత్రిక విలేకరులందరూ వారి వారి మండలాల్లో సి నాగేంద్ర పై ఫిర్యాదు చేయడం జరిగింది ఇలాంటి అధికారి పైన కఠినమైన చర్యలు తీసుకొని తగు శాఖకు న్యాయం చేసి మీడియా బృందాన్ని వారి ఆత్మ గౌరవాన్ని వారి మనోభావాలను భంగం కలిగించకుండా డి.ఎస్.పి గారికి మరియు ఎస్పీ గారికి జిల్లా కలెక్టర్ గారికి మీడియా విలేకరులందరూ కదిరి సీఐ నాగేంద్ర పై ఫిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రింట్ మీడియా విలేకరులు నరసింహులు దొడ్డప్ప రవి సురేష్ మహేష్ సోము లక్ష్మీపతి మీడియా బృందం పాల్గొన్నారు

# కోట మండలంలో వైసీపీని వీడి టిడిపిలోకి.. ప్రముఖులు.

నెల్లూరు, జులై 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

త్వరలో కోట మండలం సిద్దవరం పంచాయతీ లో వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్న ప్రముఖ రాజకీయ నాయకులు దువ్వూరు రాజగోపాల్ రెడ్డి దువ్వూరు ధ్రువ కుమార్ రెడ్డి వారి అనుచరులతో కలిసి భారీగా టిడిపిలోకి చేరనున్నారు. గూడూరు శాసనసభ్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు.

శుక్రవారం కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి. మాజీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి కనుపూరు ముత్యాలమ్మ తల్లి ఆలయ ట్రస్ట్ చైర్మన్ దశదరామిరెడ్డి సిద్దవరంలోని దువ్వూరు రాజగోపాల్ రెడ్డి స్వగృహంలో



రాజగోపాల్ రెడ్డి ని మరియు ధ్రువ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కోట మండల తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, మా ప్రియతమ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో ప్రముఖ పాత్ర వహించిన. కోట మండల సిద్ధవరం పంచాయతీ నాయకులు దువ్వూరు రాజగోపాల్ రెడ్డి. ధ్రువ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీలోకి రావాల్సిందిగా వారి సేవలు అందించాల్సిందిగా ఆహ్వానించడం జరిగింది అందుకు వారు సానుకూలంగా స్పందించారు త్వరలో వారు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వస్తారని వారి వెంట వైసిపి నాయకులు కార్యకర్తలు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరుతారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వాకాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భార్యా భర్తల మధ్య గొడవ..

●భర్త తమ్ముడు హత్య..

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 17;

నాలుగు నెలల క్రితం వివాహం చేసుకొని అప్పటినుండి తరచూ గొడవ పడుతున్న భార్యాభర్తల ఇరువర్గాలు పంచాయతీ మాట్లాడుకుంటున్న సందర్భంలో జరిగిన వివాదం ఘర్షణకు దారితీసి ఒకరు హత్య చేయబడ్డారు. ఈ ఘటన మాచర్ల మండలంలోని రేగులవరం తండా గ్రామం లో గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. రేగులవరం తండా గ్రామానికి చెందిన వాంకుడావత్ భరత్ నాయక్ కు, వెల్దుర్తి మండలం శ్రీరాంపురం తండా గ్రామానికి చెందిన రమావత్



ప్రభుత్వాసుపత్రిలో బర్మా నాయక్ మృతదేహం

అనూషకు నాలుగు నెలల క్రితం వివాహం అయింది. వివాహమైనప్పటినుండి వీరు హైదరాబాదులో ఉంటున్నారు. వీరి మధ్యలో తరచుగా చిన్న చిన్న గొడవ జరుగుతుండడంతో శనివారం హైదరాబాదు నుండి రేగులవరంతండా గ్రామానికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న అనూష తండ్రి అంజి నాయక్ సుమారు 15 మందితో కలిసి రేగులవరం తండా గ్రామానికి చేరుకున్నారు. అనూష తల్లిదండ్రులు అల్లుడి ఇంటికి వెళ్ళకుండా వాళ్ళతో బజార్లోనే మాట్లాడుతుండంతో ఇక్కడ వద్దు ఇది భార్యాభర్తల గొడవ ఇంటికి వెళ్ళి మాట్లాడుకుందాం రండి అని భరత్ నాయక్ కుటుంబ సభ్యులు చెప్పడంతో ఇంటికి వెళ్లి మాట్లాడేది ఎందుకు అంటూ రెట్టించుకొని ఇరువర్గాలు గొడవకు దిగారు. ఈ ఘర్షణలో భరత్ నాయక్ తమ్ముడైన బర్మానాయక్ (23)పై దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విజయపురి సౌత్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మీడియా అకాడమిలో డిజిటల్ ఆర్కైవ్స్

## మనసు ఫౌండేషన్ ప్రతినిధులతో ఛైర్మన్ చర్చలు

తెలంగాణ మీడియా అకాడమీ చేపడుతున్న డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడానికి శుక్రవారం మనసు ఫౌండేషన్ ప్రతినిధి బృందంతో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చర్చలు జరిపారు. తెలంగాణ మీడియా అకాడమీ పాత తెలుగు, ఆంగ్ల, ఉర్దూ వార్తాపత్రికలను డిజిటలైజ్ చేసి జర్నలిస్టులు, పరిశోధకులు, విద్యార్థులు, ఇతర ఆసక్తిగల వారికి లక్షలాది పేజీల సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణకు సంబంధించిన

సుమారు 8 లక్షల పేజీలు డిజిటల్ ఆర్కైవ్‌లో నిక్షిప్తమై ఉన్నాయి. ఈ విలువైన సమాచారాన్ని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ ఆర్కైవ్స్‌ను మరింత అభివృద్ధి చేయడం,



సమాచార శోధనను సులభతరం చేయడం వంటి అంశాలపై మనసు ఫౌండేషన్ ప్రతినిధులతో విస్తృతంగా చర్చలు జరిగాయి. సమావేశంలో మనసు ఫౌండేషన్ చైర్మన్ రాయుడు, సభ్యులు చంద్రమౌళి, దాము బాలాజీ, వి. శేషతలపతి సాయి, ఎ.వి. రమణమూర్తి, జగన్ పాల్గొన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ తరఫున కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణచందర్ రావు, అకాడమీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సందర్భంగా మనసు ఫౌండేషన్ దాదాపు 28 లక్షల పేజీల చారిత్రక వార్తాపత్రికలు, పుస్తకాలు, గెజెట్లు, మ్యాగజైన్లు, ఇతర విలువైన పత్రాలను డిజిటలైజ్ చేసి భద్రపరిచిన విశిష్ట సేవలను తెలంగాణ మీడియా అకాడమీ అబినందించింది. భవిష్యత్ తరాలకు చారిత్రక సమాచారాన్ని అందుబాటులో ఉంచేందుకు ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో డిజిటలైజేషన్ ప్రక్రియలో కాపీరైట్ నిబంధనలను పాటించడం, సంబంధిత అధికారుల అనుమతులు పొందడం, అరుదైన పుస్తకాలు, వార్తాపత్రికలు, గెజెట్లు, మోనోగ్రాఫ్‌లు, ఇతర చారిత్రక పత్రాలను డిజిటల్ రూపంలో భద్రపరచడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే డిజిటల్ ఆర్కైవ్స్‌ను మరింత విస్తరించే దిశగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం, డిజిటలైజ్ చేసిన పత్రాలకు సమగ్ర ఇండెక్సింగ్, డాక్యుమెంటేషన్ నిర్వహించడం, ప్రత్యేక డిజిటల్ ఆర్కైవ్స్ వెబ్‌సైట్‌ను అభివృద్ధి చేయడం, డేటా భద్రత కోసం ప్రత్యామ్నాయ కాపీలను భద్రపరచడం, జాతీయ స్థాయి సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఉత్తమ విధానాలను అనుసరించడం వంటి అంశాలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు, అకాడమీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాఎజ) మలకవారిపల్లిలో ఋతుపరమైన జబ్బుల పై అవగాహన కార్యక్రమం



జనసముద్రం న్యూస్ అమడగూరు 17/07/2026

ఆమడగూరు మండలంలో మలక వారి పల్లి గ్రామంలో ఆరోగ్య సమస్యలపై వ్యాధి నివారణకు అవగాహన కార్యక్రమం నిర్వహించడంఈ కార్యక్రమంలో ప్రజలకు డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరం, అతిసారం వంటి ఋతుపరమైన వ్యాధుల గురించి వివరించి, వాటి నివారణ చర్యలను తెలియజేశారు. ప్రజలకు అందించిన ముఖ్య సూచనలు ఏమనగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దోమల నివారణకు దోమతెరలు, మస్కిటో రిపెలెంట్లు ఉపయోగించాలి. తాగునీటిని మరిగించి లేదా శుద్ధి చేసి మాత్రమే తాగాలి. చేతులను తరచుగా సబ్బుతో కడుక్కోవాలి. జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి. వైద్యుల సలహా లేకుండా స్వయంగా మందులు వాడకూడదు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన్ కుమార్ , సి హెచ్ ఓ రెడ్డెమ్మ , హెల్త్ అసిస్టెంట్ బాబు,ఆచీవీ భారతి, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో వైభవంగా జగన్నాథస్వామి రథయాత్ర..



●కూర్మవతారంలో భక్తులకు దర్శనం.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన లక్ష్మీపురం గ్రామంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర సంతాన గోపాల జగన్నాథస్వామి వారి రథయాత్ర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రెండో రోజు స్వామివారు దశావతారాల్లో విశిష్టమైన ‘శ్రీ కూర్మవతారం’లో భక్తులకు కనువిందు చేశారు.

క్షీరసాగర మథన సమయంలో మందర పర్వతాన్ని తన వీపుపై నిలిపి, దేవతలను కాపాడిన కూర్మవతార ఘట్టాన్ని గుర్తుచేస్తూ, ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. కూర్మవతారంలో దర్శనమిచ్చిన స్వామివారిని చూసి భక్తులు పులకించిపోయారు. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

# చిన్న వెంకన్న సేవలో ఎమ్మెల్యేలు.



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి నెల్లూరు జిల్లా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దంపతులు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కలిసి శుక్రవారం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు . ప్రదక్షిణలు చేసి స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వీరికి ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను ,శేష వస్త్రాన్ని సమర్పించారు. ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు స్వామివారి జ్ఞాపికను అందజేశారు.

## బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సుకు హైకోర్టు అనుమతి

హైదరాబాద్: బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. శాంతియుతంగా నిర్వహించుకోవాలంటూ షరతులతో కూడిన అనుమతిని ఉన్నత న్యాయస్థానం మంజూరు చేసింది. రహదారుల దిగ్బంధం, రెచ్చగొట్టే విధానం ఉండొద్దని బీఆర్ఎస్‌ను ఆదేశించింది.

హైదరాబాద్ సరూర్‌నగర్‌లో శనివారం యువ సంగ్రామ సదస్సు నిర్వహించేందుకు బీఆర్ఎస్ ఏర్పాట్లు చేసింది. అయితే పోలీసులు దీనికి అనుమతి ఇవ్వలేదు. దీంతో ఆ పార్టీ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందంటూ ఇంటెలిజెన్స్ రిపోర్టు ఉందని హోంశాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజే హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సదస్సు నిర్వహించే ప్రాంతంలో పార్కింగ్‌కు ఏర్పాట్లు లేవన్నారు. దీనిపై స్పందించిన ఉన్నత న్యాయస్థానం.. 17 రోజుల క్రితం అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటే ఎందుకు నిర్ణయం తీసుకోలేదని.. ఏదైనా సమస్య ఉంటే ఎందుకు వారికి సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించింది. అనంతరం సదస్సుకు అనుమతి ఇస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# ప్రజాధనం వృథా.. మూడు రోజులుగా స్పందించని విద్యుత్ శాఖ!






**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 17**

వినాయక్ నగర్‌లో గత మూడు రోజులుగా పగలు, రాత్రి తేడా లేకుండా వీధి విద్యుత్ దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. దీనివల్ల భారీగా విద్యుత్ వృథా అవుతూ ప్రజాధనం దుర్వినియోగమవుతోంది. స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికీస్పందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.

ప్రజల సొమ్ముతో నడిచే ప్రభుత్వ వ్యవస్థలో ఇలాంటి నిర్లక్ష్యం ఎంతవరకు సమంజసం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఓ ఆర్ ఆర్ పై రోడ్డు ప్రమాదం... ఇద్దరి స్పాట్ డెడ్





**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,**
**జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**

కీసర పోలీస్ స్టేషన్ పరిధి లోని ఓ ఆర్ ఆర్ పై తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదం లో ఇద్దరు మృతి చెందారు.కీసర నుండి ఘట్కేసర్ వైపు వెళ్తున్న గొర్రెల వ్యాన్ రాంపల్లి శివారులో పక్కన పెట్టి డ్రైవర్ నిద్రిస్తున్నాడు.వెనక నుండి గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రాములు (60)రషీద్ (40)అక్కడికక్కడే మృతి చెందారు.వీరు మెదక్ జిల్లా వాసులుగా కీసర పోలీస్లు గుర్తించారు.

# జగన్ 2.0 సూపర్ యాప్ పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పీఆర్కే



**జనసముద్రంన్యూస్,మాచర్ల, జూలై 17:**

పల్నాడుజిల్లా మాచర్లపట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో 'జగన్ 2.0 సూపర్ యాప్' పోస్టర్ ను పల్నాడు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాచర్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐటీ హబ్ గా దూసుకెళ్తున్న నెల్లూరు జిల్లా :-కలెక్టర్ హిమాన్షు శుక్ల.



**నెల్లూరు, జూలై 17 జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఐటీ హబ్‌గా దూసుకెళ్తున్న నెల్లూరు జిల్లాలో ఐటీ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమర్షియల్ భవనాలు, కార్యాలయ స్థలాలు, భూముల యజమానులు తమ వివరాలను itinfra.ap.gov.in వెబ్‌సైట్‌లో ఉచితంగా నమోదు చేసి ఐటీ అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# జూలై 22న 'తల్లికి వందనం' నిధుల జమ విద్యా సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, జూలై 17,**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం కింద జూలై 22న 64,76,590 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 15,000 చొప్పున నిధులు జమ చేయనున్నట్లు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు. ప్రతి లబ్ధిదారుని నుంచి రూ. 2,000 మినహాయించి ఆ మొత్తాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సౌకర్యాల అభివృద్ధికి వినియోగిస్తారని చెప్పారు. ఒకటో తరగతిలో కొత్తగా చేరే సుమారు 59,500 మంది, జూనియర్ ఇంటర్‌లో చేరే 56,100 మంది విద్యార్థులు కూడా ఈ పథకంలో లబ్ధి పొందనున్నారని పేర్కొన్నారు. వివిధ కారణాల వల్ల అర్హత నిర్ధారణ జరగని సుమారు 1,55,000 మంది విద్యార్థుల వివరాలను పరిశీలించి వెరిఫికేషన్ పూర్తి చేసిన అనంతరం ఆగస్టు 30న వారికి కూడా నిధులు జమ చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి విద్యార్థికి పథకం ప్రయోజనం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆమె వెల్లడించారు.

# అగ్నిప్రమాద కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించిన నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్,దుర్గి, జూలై 17:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి లో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం లో నిడుగుండ కృష్ణ గృహం పూర్తిగా కాలిపోయింది. బుడగ జంగాల కాలనీలో అగ్నిప్రమాదం జరిగిందన్న విషయం తెలుసుకున్న రెంటచింతల మండలం రెంటాల గ్రామ వాస్తవ్యులు, ఏపీ అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి ఆ కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్నిప్రమాదం జరగటం చాలా బాధాకరం అని అన్నారు.



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# యాదవ సంఘాల సంఘీభావం శివచరణ్‌పై చర్యలు కోరుతూ

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 17**

యాదవ, గౌడ్ కులాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జక్కిడి శివచరణ్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలి: యాదవ సంఘాల డిమాండ్

యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు శ్రీమతి పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ ను మల్కాజిగిరి యాదవ సంఘం నాయకులు, వివిధ యాదవ సంఘాల ప్రతినిధులు కలిసి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా యాదవ, గౌడ్ కులాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జక్కిడి శివచరణ్ రెడ్డి వ్యవహారాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాప్రతినిధి హోదాలో, ముఖ్యంగా యువతకు మార్గదర్శకంగా ఉండాల్సిన





యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించిన వ్యక్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అనర్హుడని పేర్కొంటూ, వెంటనే అతనిని ఆ పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు నేటి, రేపటి తరాలకు తప్పుదారి చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండలి రాధాకృష్ణ యాదవ్, పూలపల్లి సుందర్ యాదవ్, ఆకుల బాలేష్ యాదవ్, గోట్ల వెంకటేష్ యాదవ్, ఎంఆర్ శ్రీను యాదవ్, శెట్టి వెంకటేష్ యాదవ్, చిలుకల చందర్ యాదవ్, మండల వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సేవలో 18 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు విద్యాసామగ్రి, తిధి భోజనం పంపిణీ

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ జులై 17:**

ఉపాధ్యాయ వృత్తిలో చేరి నేటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దివ్యాంగ ఉపాధ్యాయుడు నల్లగొండు హరినాథ్ రెడ్డి తన సేవా భావాన్ని చాటుకున్నారు. శుక్రవారం ఉదయం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పెద్దకొత్తపల్లిలో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, పెన్సిళ్లు, బలపాలు, స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు తిధి భోజనాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు, సేవాభావం అలవడాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో చదువుకొని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తిలో 18



సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు విద్యాసామగ్రి, తిధి భోజనం ఏర్పాటు



చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

హరినాథ్ రెడ్డి సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.

ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని హరినాథ్ రెడ్డిని అభినందించారు.

# దస్తావేజుల లేఖర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం:-పొత్తూరి రామరాజు

**నరసాపురం జులై 17 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం నియోజకవర్గంలోని నరసాపురం పట్టణం, మొగల్తూరు, నరసాపురం మండలాల దస్తావేజుల లేఖర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా లేఖర్లు నినాదాలు చేస్తూ తమ సమస్యలను వివరించి, టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన జీవో నెం. 396 ను విడుదల చేయడం వల్ల తమ వృత్తిపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో అమల్లోకి వస్తే వేలాది మంది దస్తావేజుల లేఖర్లు, వారి కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు.



తమ వృత్తిని, కుటుంబాల జీవనోపాధిని కాపాడేలా ప్రభుత్వం తక్షణమే ఈ అంశాన్ని పునఃసమీక్షించాలని కోరుతూ, ఈ నెల 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు ప్రకటించారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా సహకరించాలని పొత్తూరి రామరాజును విజ్ఞప్తి చేశారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, దస్తావేజుల లేఖర్ల సమస్యలను పూర్తిగా అర్థం చేసుకున్నానని, సంఘం ప్రతినిధులు వ్యక్తం చేసిన సమస్యలను సంబంధిత ప్రభుత్వ పెద్దలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, లేఖర్లకు ఎలాంటి అన్యాయం జరగకుండా తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు సేవలందిస్తున్న దస్తావేజుల లేఖర్ల జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం లేఖర్ల సంఘ సభ్యులు, మొగల్తూరు దస్తావేజుల లేఖర్ల సంఘం అధ్యక్షులు కొల్లాటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు శీలబోయి సత్యనారాయణ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మకూరు అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరు



- కొందరు ఉద్దేశపూర్వకంగా మంచినీటి పైప్ లైన్ ను ధ్వంసం చేశారు
- పైప్ లైన్ ధ్వంసం చేసిన వెంటనే తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాం
- రూ 89 లక్షలు వెచ్చించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి తాగునీటిని సరఫరా చేస్తున్నాం
- పట్టణ తాగునీటి సమస్యకు రూ.20 కోట్లతో శాశ్వత పరిష్కారం
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**నెల్లూరు, జూలై 17, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ఆత్మకూరు పట్టణ అభివృద్ధిని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలువరించలేరని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరిస్తోందని చెప్పారు.





ఆత్మకూరులోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడారు.

ఆత్మకూరు పట్టణానికి సోమశిల నుంచి తాగునీటిని అందించే ప్రధాన పైప్‌లైన్‌ను కొందరు దురుద్దేశపూర్వకంగా బోర్‌వెల్ యంత్రంతో ధ్వంసం చేశారని మంత్రి తెలిపారు. ఈ ఘటనతో పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని చెప్పారు.

సమాచారం అందిన వెంటనే అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రస్తుతం 26 ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారని తెలిపారు.

పైప్‌లైన్ ధ్వంసానికి పాల్పడిన వారిని పోలీసులు అరెస్టు చేశారని, తాగునీటి సరఫరా పునరుద్ధరణకు అత్యవసర చర్యలు చేపట్టామని వెల్లడించారు.

తాత్కాలిక మరమ్మతుల కోసం రూ. 89 లక్షలు వెచ్చించామని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఆత్మకూరు పట్టణ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రూ. 20 కోట్లతో ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మకూరు మున్సిపాలిటీలో రూ. 75 నుంచి రూ. 100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఆత్మకూరు అభివృద్ధిని అడ్డుకోలేరని, అన్ని రంగాల్లో ఆత్మకూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వలక్ష్యమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఆత్మకూరు మున్సిపల్ అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో ముద్రగడ పద్మనాభంకు ఘన నివాళులు

**మొగల్తూరు జులై 17 జనసముద్రం**

కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం మృతి పట్ల మొగల్తూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కాపు సామాజిక వర్గ హక్కుల కోసం ముద్రగడ పద్మనాభం చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన సేవలను




స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జడ్పీటీసీ తిరుమాణి బాపూజీ , పాల రాంబాబు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లి మాణిక్యరావును ఘనంగా సత్కరించిన డాక్టర్ కుకుమూడి ప్రసాద్



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూలై 17;**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ ఛైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు
పిల్లి మాణిక్యరావును పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ శుక్రవారం గుంటూరులో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ప్రసాద్ చర్మకారుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను పరిష్కరించాలని, చర్మకారుల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేయాలని ఆయనను కోరారు. ఆయన సమస్యలపై సానుకూలంగా స్పందించి చర్మకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారని అన్నారు.
లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరావును కలిసిన వారిలో కుక్కమూడి సంతోష్ (నాని),జి.వందనం తదితరులు ఉన్నారు.

## రూ18.13 లక్షల విలువైన 16 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మంత్రి ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ ముఖ్య నేత మంత్రి ఆనం ప్రధాన అనుచరుడు పిడికిలి వెంకటేశ్వర్లు కు 10 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ప్రత్యేకంగా అందచేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి




**నెల్లూరు, జులై 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ఆత్మకూరు పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య భద్రతకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.
రూ.18.13 లక్షల విలువైన 16 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. పేదలకు ప్రతి విషయంలోనూ మంచి చేయాలని ఆలోచనతో తమ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఆనం అన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పొట్లూరు సుభాషిణి కి అండగా ఉంటాం : మాజీ మేయర్ స్రవంతిజయవర్ధన్



**నెల్లూరు, జులై 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
గూడూరు నియోజకవర్గం కోట మండలం కొక్కిపాడు పంచాయతీ కి చెందిన అంగన్వాడీ ఆయా ఉద్యోగం గిరిజనులకు కేటాంచవలసి ఉన్న ఆలా చేయకుండా గిరిజనేతరులకు ఇవ్వడం పై పొట్లూరు సుభాషిణి చేస్తున్న రిలే దీక్షకు మాజీ మేయర్ స్రవంతిజయవర్ధన్ మద్దతుగా నిలిచారు.
**ఈ సందర్బంగా స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ**
సాధారణంగా అంగన్వాడీ పోస్టులు స్థానికంగా అర్హత కలిగిన అభ్యర్థులు ఉన్నపుడు వారికే ఆ ఉద్యోగం ఇవ్వడం జరుగుతుంది, ఆలా లేనపుడు మాత్రమే బయటి ప్రాంతాలవారికి అవకాశం కల్పించడం జరుగుతుంది, పాలుగోడి నర్సింహారెడ్డి గిరిజన కాలనీ లో అర్హత కలిగిన పొట్లూరి సుభాషిని ఉండడం తో పాటు ఆ అంగన్వాడీ కేంద్రం లో ఎక్కువమంది పిల్లలు గిరిజనుల పిల్లలు ఉనప్పటికి అక్కడ స్థానికంగా ఉన్న వారికీ అవకాశం ఇవ్వకుండా ఇతరులకు అవకాశం ఇవ్వడం దుర్మాగం అన్నారు, ఇది ఖచ్చితంగా గరజనుల అవకాశలను తుంగలో తొక్కడమే అన్నారు, మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పొట్లూరు సుభాషిణి ఎక్కని గడప లేదు కలవని అధికారి లేరు అయినా ఎటువంటి న్యాయం జరగలేదు, ఇప్పటికైనా అధికారులు మేల్కొని పొట్లూరు సుభాషిణి కి న్యాయం చేయాలి అని డిమాండ్ చేసారు, ఆలా కానీ పక్షములో ఈ ఉద్యమం మరింత ఉదృతం అవుతుంది అని తెలియజేసారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల







**నెల్లూరు, జూలై 17 : జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో డీఆర్వో విజయ్ కుమార్‌తో కలిసి ఉద్యోగుల గ్రీవెన్స్ ను కలెక్టర్ నిర్వహించారు.
ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను సమర్పించారు. ఉద్యోగుల సమస్యలను ఓపికగా ఆలకించిన కలెక్టర్, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ గ్రీవెన్స్ లో అందిన ప్రతి అర్జీని పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా ఆత్మకూరు బస్టాండ్ ప్రాంగణంలో తెల్లవారుజామున ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు సుబ్బారెడ్డి( 86) దుర్మరణం.

**నెల్లూరు, జులై 17, జన సముద్రం జిల్లా ప్రతినిధి**
నెల్లూరు జిల్లా ఆత్మకూరు బస్టాండ్ ప్రయాణంలో తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు మలుపు తిప్పే క్రమంలో ఓ వ్యక్తిని ఢీకొంది. ఈ ప్రమాదంలో పట్టణంలోని నాగేంద్రపురానికి చెందిన చలమల సుబ్బారెడ్డి అనే వృద్ధుడు మృతి చెందాడు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సు ఆపకుండా వెళ్ళిపోయింది. దీంతో మృతుడు సుబ్బారెడ్డి బంధువులు బస్టాండ్ ప్రాంగణంలో ఆందోళనకు దిగారు. వెంటనే పోలీసులు స్పందించి వారిని నచ్చజెప్పి ఆందోళనను విరమింప చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రైవేట్ అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఏపీ07Z0535 నెంబరు గల సోమశిల కు వెళ్లే ఆర్టీసీ బస్సు అనే గుర్తించి సయ్యద్ కరిముల్లా అనే డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికే అధిక ప్రాధాన్యత

- ప్రత్యేక పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి 32 అర్జీల స్వీకరణ
- నాలుగు వారాల్లో 329 అర్జీలు స్వీకరణ
- ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం జులై 17 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
ప్రజల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) లో అందిన ప్రతిఅర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపుతామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శుక్రవారం భీమవరం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో భీమవరం నియోజకవర్గ స్థాయి ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను ఎమ్మెల్యే అంజిబాబు, జాయింట్ కలెక్టర్ కేఆర్ కల్పశ్రీ లు స్వయంగా స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ వారం 32 అర్జీలను స్వీకరించారు.




ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఒకసారి వచ్చిన అర్జీని నాణ్యతతో పరిష్కరించడం ద్వారా అదే అర్జీదారుడు మళ్లీ మళ్లీ అదే సమస్యపై ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండా చూడటమే ప్రత్యేక పీజీఆర్ఎస్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా జూన్ 12న భీమవరంలో 113 అర్జీలు, జూలై 3నచిన అమీరంలో 34, 10న వీరవాసరంలో 150, 17న భీమవరంలో జరిగిన పీజీఆర్ఎస్ లో 32 అర్జీలతో కలిపి మొత్తం నాలుగు వారాల్లో 329



అర్జీలను అందించారని అన్నారు. ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు, ఉపాధి అవకాశాలు, రేషన్ కార్డులు, భూమి రీ-సర్వే, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్ల మరమ్మతులు తదితర అంశాలకు సంబంధించిన అర్జీలు అధికంగా వచ్చినట్లు తెలిపారు.
అర్జీలను పరిశీలించకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ముగింపు చేయరాదని అధికారులకు సూచించారు.
సేవా భావంతో సానుకూల దృక్పథంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాన్స్య విగ్రహానికి శంకుస్థాపన చేసిన చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.



**నెల్లూరు, జులై 17, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
శుక్రవారంనెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని నెల్లూరు గ్రామ దేవత ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి పాదాలచెంత ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు లో ఎన్టీఆర్ గారి కాంస్య విగ్రహానికి శంకుస్థాపన చేసిన నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే



కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి.
ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు ను కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు తరహాలో చేస్తాం. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి.
కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఏది చెబితే దానిని నుడా చైర్మన్ గా నేను చేస్తా. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి.
ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు మరియు గణేష్ ఘాట్ ను



పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.
గణేష్ ఘాట్ వద్ద ఆర్చిల నిర్మాణానికి నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సహకారంతో అతిత్వరలో పనులు పారంభిస్తాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్,కాలేజి,బస్సు డ్రైవర్లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి. ఏ.ఐ.ఆర్.టి.డి.డబ్ల్యు.ఎఫ్

**నెల్లూరు, జులై 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
కనీస వేతన చట్టాన్ని ప్రైవేటు స్కూల్,కాలేజి బస్సు డ్రైవర్లకు, అమలు చేయాలని శుక్రవారం రోజు గూడూరు పట్టణంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజీలో బస్సు డ్రైవర్లు కి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం జిల్లా కార్యదర్శి కె.సురేష్ తెలియజేశారు. నెల్లూరు జిల్లాలో దాదాపుగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న డ్రైవర్లు సుమారు వెయ్యి మందికి పైగా ఉన్నారని, వీళ్లకు నెలకు పదివేల నుండి 18 వేల లోపల జీతం తీసుకునే కార్మికులు ఉన్నారని, వీళ్లకు ఎటువంటి కార్మిక హక్కులు లేవని, పి.ఎఫ్,ఇ.ఎస్.ఐ సౌకర్యాలు లేవని, వేతనంతో కూడిన సెలవులు, విశ్రాంతి గదులు,మధ్యాహ్నం భోజన సదుపాయాలు లేవని,



సదుపాయాలన్నీ కల్పించడానికి మరియు ప్రతి ఒక్క డ్రైవర్ కు కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. గూడూరు సి.ఐ.టి.యు కార్యదర్శి మాట్లాడుతూ డ్రైవర్ కు నెలకు కనీసం ఒక సెలవు ఇవ్వాలని,డ్రైవర్ల పిల్లలకు ఆ స్కూలు మరియు కాలేజీ నందు ఒకరికి ఉచిత విద్య అందజేయాలని, ఉదయం నుండి సాయంత్రం వరకు స్కూలు,కాలేజి,దగ్గర ఉండే డ్రైవర్లకు మధ్యాహ్న భోజనం మరియు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, విద్యాసంస్థలలో ఎక్కువ బస్సులు కలిగినటువంటి యాజమాన్యం అదనంగా ఇద్దరు డ్రైవర్లును ఏర్పాటు చేయాలని, డ్రైవర్లకు రెండు జతలు యూనిఫారం ఇవ్వాలని, ప్రతినెల 1వ తేదీ జీతం ఇవ్వాలని పలు డిమాండ్లపై ఈనెల 30వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నా కార్యక్రమంలో డ్రైవర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఆయా కళాశాల బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

## జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లేబర్ క్యాంపులో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం, ఇతర రాష్ట్రాల కార్మికులకు అవగాహన...తనిఖీల్లో 41 వాహనాలు సీజ్,

**జన సముద్రం న్యూస్**
**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 17,2026:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని లేబర్ క్యాంపులో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఆదేశాల మేరకు జైపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. నవీన్ కుమార్, జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా వారి నివాస ప్రాంతాలలో బ్యారక్ తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో 22 బైక్స్ ఆరు మినీ బస్ లు 9 ట్రాలీ వాహనాలు 4 ఆటో లను సీజ్ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమానికి జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు హాజరై జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో పనిచేసే కార్మికులతో మాట్లాడడం జరిగింది. జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన కార్మికులకు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తమ తమ స్వగ్రామం పరిధి పోలీస్ స్టేషన్ నుంచి వారిపై ఎలాంటి పోలీస్ కేసుశ్రీబ లేవని ఎన్.ఓ.సి, సర్టిఫికెట్ తీసుకు వచ్చి జైపూర్ పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని అదేవిధంగా కార్మికుల నివాసం ఉండే బ్యారక్ చుట్టుపక్కల ప్రాంతాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్లాంట్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఆయన



సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయిని సేవించవద్దని, కొనుగోలు చేయవద్దని, విక్రయించవద్దని, రవాణా చేయవద్దని స్పష్టం చేశారు.
ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నా, సరఫరా చేస్తున్నా లేదా అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్నా వెంటనే సమీప పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. గంజాయి సంబంధిత నేరాలపై పోలీసు శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని, అలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు స్థానిక చట్టాలను గౌరవిస్తూ ప్రశాంత వాతావరణంలో జీవించాలని సూచించారు. లిగుర్తింపు కార్డులు, ఆధార్ వంటి ధ్రువపత్రాలను ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని, యాజమాన్యం వద్ద తమ పూర్తి వివరాలు నమోదు చేయించాలని తెలిపారు. ప్లాంట్ పరిసరాల్లో గొడవలు, మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం, చట్టవిరుద్ధమైన పనుల్లో



పాల్గొనడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏవైనా వ్యక్తిగత సమస్యలు, వేధింపులు లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు.
సైబర్ నేరాల విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. మోసపూరిత కాల్స్ లేదా సందేశాలు వచ్చిన వెంటనే పోలీసులకు లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.
ప్రతి కార్మికుడు చట్టాలను పాటిస్తూ, పరస్పర సహకారంతో పనిచేస్తే సురక్షితమైన, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని, ప్రజల భద్రత, నేరాల నివారణ కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అవసరమైన సమయంలో పోలీసుల సహకారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమారం ఎస్సై ఏ. రాజేందర్, పాల్గొన్నారు